# “క్రీస్తునందు” దేవుని నీతి బయలుపరచబడెను

## God’s Righteousness Revealed “in Christ”

**పాఠ్యోద్దేశము :** క్రైస్తవులు దేవునితో గల సహవాసమును ఆనందించుటకై, దేవుడు తన నీతిని మానవునికి బయలుపరచుటకు “క్రీస్తునందు” అనే రాజ్యము ఎలా సాధ్యపరచెనో తెలియజేయుట.

**లేఖనము :** రోమా 3:21-26.

**పదనిర్వచనములు:**

ఎ. మహిమ (గ్రీకు, డోక్సా-doxa), ప్రాథమికముగా ఒక అభిప్రాయమును, అంచనా వేయుటను సూచిస్తుంది. మరియు మంచి అభిప్రాయము నుండి గౌరవము అనునది ఫలితముగా వచ్చునని సూచిస్తుంది. దేవుని మహిమ దేవుని నీతియందు బయలుపరచబడెను.

బి. దయను తిరిగిపొందుట (హిలస్టెరియన్ - hilasterian), ఈ గ్రీకు పదము హెబ్రీ. 9:5 లో కరుణాపీఠము అని అనువదించబడినది. జంతువుల రక్తము ప్రాయశ్చిత్త బలిగాను మరియు దయను మరలా పొందుటకును ప్రధాన యాజకుని ద్వారా కరుణాపీఠము నొద్ద పాతనిబంధనలో అర్పింపబడెను. ఆలయములో అతి పరిశుద్ధ స్థలమని పిలువబడుచోట దేవుని సన్నిధి ఉన్నది. కరుణాపీఠమునకు “కప్పొరెత్” అనునది హెబ్రీ పదము ఇది “కిప్పర్” అను పదమునకు సంబంధించినది. దాని అర్థము ఏమిటంటే మూసివేయుట లేక తుడిచివేయుట మరియు నేరముల కొరకు ప్రాయశ్చిత్తము లేదా నేరములను క్షమించుట.

యేసుక్రీస్తు రక్తము చేత తన ప్రజల యొక్క పాపముల కొరకు సిలువపైన యేసు యొక్క దయానుగ్రహమైన బలి వలన దేవుని క్రొత్తనిబంధనలో ఆయన దయను చూపించెను (25వ వచనం). దేవుని నీతి బయలుపరచబడి నమ్మకత్వము గల క్రైస్తవులకు కరుణాపీఠము అనుగ్రహింపబడెను. మన కొరకు దేవుని సన్నిధి ఉన్నది. అందువలన దయానుగ్రహము అంటే దేవుని కనికరము లేదా దేవుని వాత్సల్యము అని అర్థము. దయానుగ్రహమైన యేసురక్తములో ఒక క్రైస్తవుడు కలిగియున్న విశ్వాసమును బట్టి ఒక పాపి పట్ల ఆయన స్వభావము మారుతుంది. కాని, దేవుడు మార్పు లేనివాడు. ఈ విధముగా పశ్చాత్తాప్తుడైన పాపియొక్క విశ్వాసమును ఆధారము చేసుకొని పాపము కొరకు యేసురక్తము దయానుగ్రహముగా మారినది. క్రీస్తునందు క్రైస్తవులపై కృప పరిపాలించును ఎందుకంటే దేవుని కరుణా పీఠమునకు మనము వచ్చితిమి (రోమా 5:21; యోహాను 1:5-9).

సి. న్యాయము (డైకాయిస్ - dikaios), నీతి

డి. న్యాయమును తీర్చువాడు మరియు న్యాయమైన తీర్పు తీర్చుట (డైకాయిసిస్ -dikaiosis), న్యాయమును ప్రకటించుట, తీర్చుట.

ఈ. విమోచన (అపొసుస్ట్రోసిస్- aposustrosis), శేషము కొర్కై విడుదల. ప్రాయశ్చిత్తమునకు ఫలితముగా క్షమాపణ మరియు నీతిమంతులుగా తీర్చబడుట విమోచనము పొందుట అని రోమా 3:24 లో వాడబడెను. “క్రీస్తు యేసునందు విమోచనము ద్వారా” పాపముల యొక్క అపరాధము నుండి విడుదల.

## ఉపోద్ఘాతము

మానవుడు తన తోటివారి కంటే అధికుడుగా ఉండుటకు ఇష్టపడతాడు. మానవుడు తన సమకాలికుల కంటే ఎక్కువగా పెద్దవాడుగా, బలమైనవాడుగా, జ్ఞానవంతునిగా మరియు శక్తిమంతునిగా ఉండుటకు కోరికను కలిగియుంటాడు. గొప్పగా ఉండుటకు అతడు ఆశిస్తాడు. ఇది వారసత్వముతో కూడిన అవసరతగా కనిపించుచున్నది ఎందుకంటే ఇది సార్వత్రికమైనది మరియు సమయము లేనిది. అంటే ప్రపంచంలో ప్రతి ఒక్కరు ఎల్లప్పుడు దీనిని చేయుచున్నారు. ప్రతి ఒక్క వ్యక్తి లోపల దేవుడు అవసరతను పెట్టాడు అని అర్థము. అతడు లేక ఆమె యొక్క సాధించ వలసిన కార్యములో చేయుటకు, సాంఘిక స్వీకరణను పొందుటకు మరియు మహిమను పొందుటకు మానవాళి ఒక శాశ్వతమైన అవసరతను కలిగియుండెను. పుట్టుకతోనే ఈ మూడు అవసరతలు మానవులందరిలో ఉంచబడెను.

ఈ విధమైన స్వభావ సిద్ధమైన అవసరతలను తీర్చుకొనుటకు ఒక వ్యక్తి ప్రయత్నించునప్పుడు న్యూనతా భావము వృద్ధి చెందగలదు. ఇది బాల్యములో జరుగును. వారి ప్రయత్నములలో సాంఘిక అంగీకరణను పొందుకొను నిమిత్తము వారి మొదటి యత్నములలో ఇది జరుగును. పిల్లలు సాధించుటకు చేయు ప్రయోగాలను గూర్చి తల్లిదండ్రులు కఠినముగా ఉన్నట్లయితే, ఈ బలమైన కోరికను తీర్చుకొనుటకు చేసిన ప్రయత్నముల నిమిత్తమై అతడు లేక ఆమె అవమానముగా భావించుదురు. వారి లేత మనస్సాక్షి కలిగిన మనస్సులో ఈ భావములు “కట్టివేయ బడినవి”గా మారును. ఇది బిడ్డ భవిష్యత్తులో నేర్చుకొనుటకు మరియు సాధించుటకు ఆటంకముగా మారవచ్చు. ఈ కట్టివేయబడిన భావములే “న్యూనతా భావములు” వారిలో “క్రియ చేయుటకు కలిగిన ఇష్టము”ను ఈ భావములు దొంగిలించును. మన న్యూనతా భావములను అధిగమించుటకు క్రైస్తవులమైన మనకు విశ్వాస మూలముగా నీతిమంతులుగా తీర్చబడుట అనునది చాలా ఉపయోగకరమైన సిద్ధాంతము.

బహుకొద్దిమంది మహిమ యొక్క హెచ్చైన స్థితిని చేరుకుంటారు. కొంతమంది ఇది ఒంటరి ప్రదేశమున కనుగొంటారు. అంటే తోటి వారిని అధిగమించుటకై తమ దృష్టిలో మాత్రమే గెలిచినవారుగా ఉంటారు. కొంతమంది వీరులు స్నేహితుల అన్వేషణను వదులుకుంటారు వారు కేవలం వారి స్వంత తలంపులతో ఒంటరిగా జీవిస్తారు. గొప్పగా ఉండుటయను వారు కోరుచున్న అన్వేషణలో సాంఘిక స్వీకరణ కోల్పోవుటను గూర్చి ఉన్న ప్రమాదమును కొంతమంది గుర్తిస్తారు. సాధారణముగా ఒకే విధమైన లక్షణాలు, గుణాలు కలిగియున్న ప్రజలు సహవాసముగా కలిసియుందురు; కాబట్టి స్నేహితుల కొరకైన వారి అవసరతను తీర్చుకొనుటకు, కొంతమంది ప్రజలు వారి స్వంత తలంపులలో ఒంటరిగా ఉండాలనే అన్వేషణను వదులుకుంటారు. ప్రశ్న : "రెండింటిని కలిగియుండుటకు మార్గము ఉన్నదా?" సమాధానము - అవును, ఉన్నది! అయితే అది భౌతిక స్థితులలో మాత్రం కాదు.

మానవుని మార్గములలో దేవుడు ఆశ కలిగియున్నాడని మేము చెప్పుటలేదు. దేవుడు గొప్పవాడైయున్నాడు. ఆయన సర్వశక్తిమంతుడైన దేవుడు. ఒక గురిని పొందుట దేవునికి అవసరము లేదు ఎందుకంటే ఆయనే గురియైయున్నాడు. మోషే దేవుని పేరు గూర్చి ఆయనను అడిగినప్పుడు, దేవుడు చెప్పాడు, "నేను ఉన్నవాడను అనువాడనైయున్నాను" (నిర్గమ 3:14). ఏలాగైనను మానవునితో ఆయన సహవాసము నకు సంబంధములో దేవుని పరిపూర్ణమైన నీతి సమస్యగా ఉండినదని మేము చెప్పదలిచినాము. మానవుడు ఇతరులతో సహవాసమును ఆనందించుటకు తన ప్రమాణములను తగ్గించుకొని మరియు తన బలములను పోగొట్టుకొనుచున్నాడు. దేవుడు ఎన్నడూ తన పరిశుద్ధతను మరియు నీతిని కోల్పోవువాడు కాడు. ఆయనతో సహవాసము కొరకై మానవాళిని ఆయనే సృజించినను ఇది వాస్తవము. మనము ఒకవేళ సత్యమును ఎరిగిన వారమైతే మనము తప్పక ఆయన సహవాసమును కలిగి యుండవలెను. అప్పుడు మనము క్షమాపణను పొందుకొని ఈ జీవితములోను అలాగే రాబోవు జీవితములోను సంతోషముగా నుందుము (లూకా 18:29,30). ఈ పాఠములో దేవుడు / మానవుడు అను సహవాస సంబంధము యొక్క సమస్య యేసుక్రీస్తు నందు సంపూర్ణముగా ఎలా పరిష్కరింపబడినదో తెలియజేయుచున్నాము.

## పాఠము

ఈ అంత్యదినములలో ఒక గొప్ప సంగతి మన కాలములో జరిగినది. దేవుని నీతి ఇప్పుడు కనుపరచబడెను. దేవుని నీతి ఎల్లప్పుడు మానవునికి బయలు పరచబడు చున్నదని మనము తలంచవచ్చు. దేవుడు వాస్తవముగా ఎల్లప్పుడు నీతిమంతుడై యున్నాడు. కాని ఆయన నీతి ''క్రీస్తునందు'' మానవునికి బహుమానముగా ఇవ్వబడి నట్లుగా ఎన్నడు బయలుపరచబడియుండలేదు. ఎందుకు కాదు? అను ప్రశ్న రావచ్చు.

దేవుడు నీతిమంతుడైయున్నాడు. ఆయన పరిశుద్ధుడు. ఆయన లక్షణముల న్నియు పరిశుద్ధమైనవి, ఆయన ప్రవర్తనలో ఏ బలహీనతయు కనపడదు. ఆయన స్వభావమును బట్టి "దహించు అగ్ని" గా ఆయన వర్ణించబడెను. (హెబ్రీ. 12:29). ఆయన సహవాసములోనికి ఒక పాపి రావాలంటే అతడు లేక ఆమె దహించబడవలెను. ఇది ఆశీర్వాదమును మరియు సమస్యగాను ఉండెను. మొదటిగా దేవుని నీతి మానవుని నమూనా లేక అతనికి ప్రమాణము. దేవుని నీతి లేకుండా ప్రజలు గెలిచినవారా లేదా కోల్పోయిన వారా అనునది వారు గుర్తించలేరు. వారు గనుక నీతిమంతులు కాకపోతే దేవుని స్వభావము ఆయన సహవాసములోనికి రానియ్యదు. సమస్య ఏమిటంటే ఆ మానవాళి పాపులుగా మారిరి. ఆదాము నిబంధనను అతిక్రమించినప్పుడు అది పాపము అని మనము గమనించాలి. దేవుని చేత రక్తబలులనేవి ఇవ్వబడినాయి గనుక మానవుడు దేవునితో కొద్దిపాటి పరిమితమైన సహవాసమును కలిగి ఆయన సహాయమును పొందుకొనెను.

పాపిపట్ల దేవుని స్వభావమును గూర్చి నొక్కి ఒక్కాణించుటకై పాత నిబంధన నుండి కొన్ని సంఘటనలను చూద్దాము. ఇశ్రాయేలు బిడ్డలను ప్రత్యక్షముగా దర్శించుటకు దేవుడు నిర్ణయించుకొనిన ఒక సమయము ఉన్నది. అయితే ఈ దర్శనము చుట్టునున్న కొన్ని వాస్తవములను గమనించుము. నిర్గమ. 19:10-22ను చదువుము. పరిశుద్ధత యొక్క అవసరతను గూర్చి మోషేకు చెప్పుటకు దేవుడు ఎంతో జాగ్రత్తగా నుండెను. రెండవసారి దేవుడు మోషేను పర్వతమునుండి క్రిందికి పంపించెను. దేవుడు అన్నాడు "ప్రజలు చూచుటకు యెహోవా యొద్దకు హద్దు మీరి వచ్చి వారిలో అనేకులు నశింపకుండునట్లు నీవు దిగిపోయి వారికి ఖండితముగా ఆజ్ఞాపించుము." 21వ వచనము. క్రీస్తుకు ముందు ఏ మనుష్యుడును దేవునితో ముఖాముఖి అనుభవమునకై అనుమతించబడలేదు, కాని మోషే దేవునితో అతి దగ్గరగా ఉండుటకు మాత్రము అనుమతించబడెను. నిర్గమ 33:18-23 చదువుము. దేవుడు చెప్పాడు, "నీవు నా ముఖమును చూడజాలవు ఏ నరుడును నన్ను చూసి బ్రతుకడనెను''. 20వ వచనము.

వీలైనంత వరకు దేవుడు ఇశ్రాయేలు ప్రజలకు దగ్గరగా వచ్చెను. ప్రత్యక్ష గుడారము నొద్ద మరియు తరువాత దేవాలయమునొద్ద బలులను బట్టి ఇది జరిగి యుండెను. అతి పరిశుద స్థలములో దేవుడు మానవుడ్ని కలిసెను. ఈ విధమైన ఏర్పాటు ఉనికిలో ఉండుటకు వేలకొలది జంతువుల బలులు అర్పింపబడెను. దేవుని మహిమ ద్వారా తన సన్నిధిని తెలియజేసినప్పుడు మానవుని యొక్క భౌతిక జీవితమునకు కొన్ని ప్రమాదములు ఉన్నవి. మానవుడు పాపములో ఉండగా దేవుని నీతి అతనికి మరింత దగ్గర సంబంధమును కలిగియుండుటకు వచ్చినప్పుడు ఏమి జరిగినదో ఇక్కడ ఉన్నది:

*భూమి తన నోరు తెరచి వారిని వారి కుటుంబములను కోరహు సంబంధులందరిని మ్రింగివేసెను.*
*సంఖ్యా 16:32.*

ఒక సారి దేవునికి వ్యతిరేకముగా ప్రజలు మాట్లాడిరి.

*అందుకు యెహోవా ప్రజలలోనికి తాపకరములైన సర్పములను పంపెను. అవి ప్రజలను కరువగా ఇశ్రాయేలీయులలో అనేకులు చనిపోయిరి. సంఖ్యా 21:6.*

దేవుని సన్నిధి యొక్క నడిపింపు లేక అన్యులు పూర్తిగా విఫలులైరి. అయితే యూదులు వారికంటే మంచిగా ఉండిరి, కాని కొన్ని పరిస్థితులలో వారు వ్యతిరేకించి నపుడు వెంటనే మరణమును అనుభవించిరి. జంతువుల బల్యర్పణ నుండి రక్త ప్రవాహము కొనసాగించబడకుండా, ఏ మనుష్యుడు దేవునితో సహవాసము కలిగి జీవించలేడు అనునది విశదమవుతుంది.

చట్టరూపములో రాతి పలకలపై దేవుని నీతి యొక్క ఒక భాగము వ్రాయబడెను. ఏలాగైనను అది మనిషిని ఖండించెను. పాపపరిహారార్థబలి లేకుండా మానవుని నీతికి వ్యతిరేకముగా దేవుని నీతికి సరిపడు ఏ పరిస్థితియైనను కేవలము నోటితో చెప్పబడు మాటగా గాని ఒక నాటకముగా గాని ఉండవచ్చు. ఇది ఒక వృత్తి నిపుణుడు (professional) మరియు ఒక ఔత్సాహిడుడు (amateur) మధ్య జరిగే కత్తి పోరాటము వంటిది. బ్రతకడానికి అతడు తప్పక పోరాటము చేయవలెనని ఔత్సాహికునికి చెప్పబడుతుంది. కాని అతడు ఒక తప్పు చేసినను అతడు చనిపోతాడు. మానవుని తప్పిదముల (పాపములు) కొరకు దయానుగ్రహమైన బల్యర్పణ లేకుండా ఉండే "దేవుడు / మానవుడు సహవాసము"ను వివరించుటకు ఇది కూడా ఒక బలహీనమైన ఉదాహరణగా ఉన్నది.

మానవునికి దేవుడు తన స్వంత స్వభావమును బయలుపరచుటకు దేవుడు ఒక మార్గమును వెదకెను. ఏమైనను మానవుడ్ని నాశనము చేయని పరిస్థితిగా అది ఉండవలెను. లేదా ఆ వ్యక్తి యొక్క బలహీనతను బట్టి అతడు అవమానభరితుడై దేవుని సన్నిధిలో బయపడుటకు అది సహకరించును, సమాధానములన్నియు యేసు క్రీస్తు నందు కనుగొనబడును. లేఖనములను చూడుము.

*ఆ వాక్యము శరీరధారియై కృపాసత్యసంపూర్ణుడుగా మన మధ్య నివసించెను తండ్రి వలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి.*

*ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదు. తండ్రి రొమ్మునను న్న అద్వితీయ కుమారుడే ఆయనను బయలుపరచెను. యోహాను 1:14,18*

*లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకే గాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు.*

*ఆ తీర్పు ఇదే; వెలుగు లోకములోనికి వచ్చెను గాని తమ క్రియలు చెడ్డవైనందున మనుష్యులు వెలుగును ప్రేమింపక చీకటినే ప్రేమించిరి దుష్కార్యములు చేయుప్రతి వాడు వెలుగును ద్వేషించును, తన క్రియలు దుష్క్రియలుగా కనబడుకుండునట్లు వెలుగునొద్దకు రాడు. సత్యవర్తనుడైతే తన క్రియలు దేవుని మూలముగా చేయబడి యున్నవని ప్రత్యక్షపరచబడునట్లు వెలుగునొద్దకు వచ్చును.*
*యోహాను 3:17,19-21.*

దేవుని నీతిని లోకమునకు చూపించు మహత్తరమైన పనిని యేసు చేసెను. ఆయన తీర్పు తీర్చుటకు రాలేదు కాని దేవుని నీతి యొక్క ప్రదర్శనను మానవుడు కలిగియుండుటకు ఏర్పాటు చేసియున్నాడు. ఒకవేళ యేసుక్రీస్తు దేవుని నీతి చేత లోకమునకు తీర్పు తీర్చుటకు వచ్చినట్లయితే సందేహము లేదు, అందరును అవమానముతో పాపులని ప్రకటించబడియుండేవారు. యేసు లోకమును విడచి పెట్టినపుడు వెంటనే వెలుగు విడిచెను. యేసు తన శిష్యులకు చెప్పాడు, "నేను ఈ లోకములో ఉన్నప్పుడు లోకమునకు వెలుగునని చెప్పెను" (యోహాను 9:5).

మనకు తన నీతిని బయలుపరచుటకు దేవుడు వేసిన ప్రణాళికయే శారీరకముగా యేసు క్రీస్తును పంపించు మార్గమైయున్నది. ఆయన మనతో సన్నిహితముగా ఉండ వలెనని కోరియుండెను. సిలువపై ఆయన తన ఊపిరిని వదిలిన తరువాత మాత్రమే యేసు నీతిమంతుడని రుజువు చేయబడెను అనునది వాస్తవము అని గ్రహించవలెను. అప్పుడంటే అప్పుడు మాత్రమే ఆయన పాపమును ఎరుగడు అని చెప్పబడగలిగినది. (2 కొరింథీ. 5:21).

*ఆయన కుమారుడైయుండియు తాను పొందిన శ్రమలవలన విధేయతను నేర్చుకొనెను. మరియు ఆయన సంపూర్ణ సిద్ధి పొందినవాడై మెల్కీ సెదెకు యొక్క క్రమములో చేరిన ప్రధాన యాజకుడని దేవుని చేత పిలువబడి, తనకు విధేయులైన వారికందరికిని నిత్యరక్షణకు కారకుడాయెను.*
*హెబ్రీ. 5:8-10*

*యేసు మరణము దేవుని నీతిని కనుపరచెను. పూర్వము చేయబడిన పాపములను దేవుడు తన ఓరిమివలన ఉపేక్షించినందున ఆయన తన నీతిని కనుపరచవలెనని క్రీస్తుయేసు రక్తమునందలి విశ్వాసము ద్వారా ఆయనను కరుణాధారముగా బయలుపరచెను. రోమా 3:25-26*

*"నీతి యావత్తును జరిగించుటకు" యేసు వచ్చెను. మత్తయి 3:15*

సిలువపై దేవుని నీతికి ఆయన విధేయత అనునది ఆయన యొక్క చివరి "నీతి కార్యము" (రోమా 5:18). దేవుని నీతికి సిలువ ఏ విధముగా ప్రదర్శనయై యున్నది? గతంలో చేసిన పాపములను దేవుడు క్షమించియున్నాడు. ఇంకా కొంత మంది సంపూర్ణులు కారు అను సత్యమును బట్టి భవిష్యత్తులో వారు జీవమును కలిగి యుండుటకై ఇతర పాపులను కూడా నీతిమంతులుగా తీర్చుటకు ఆయన ప్రణాళిక కలిగియుండెను. దీనిని బట్టి, దేవుడు తన నీతి యొక్క ప్రమాణమును తగ్గించెనని విశదమవుతుంది. అలా గనుక ఒక వ్యక్తి ఆలోచన చేయగలిగితే, దేవుడు

నీతిమంతులుగా తీర్చు వారి పాపముల కొరకై సిలువ పైన యేసు శ్రమను ఆయన చూడవలసిన అవసరత ఏర్పడింది. దేవుడు నీతిమంతుడు మరియు ఆయన నీతిమంతునిగా తీర్చువాడు (రోమా 3:26).

సిలువ అనునది పాపమునకు దేవుని నీతి స్వభావము యొక్క ప్రదర్శనయై యున్నది. యేసు జీవితము మరియు మరణము అనునవి దేవుని నీతి యొక్క పరిపూర్ణమైన ఉదాహరణగా మనము ఇప్పుడు గ్రహించాలి. మానవునికి దేవుని నీతి ప్రదర్శన ఎలా కొనసాగుతుంది? అనునదే ప్రశ్న. పరిపూర్ణమైన విధేయత కలిగిన కుమారునిగా యేసు అందరి కొరకు చనిపోవునట్లు సరియైన అవకాశము కలిగెను. ఆయన తన స్వంత జీవితమును ఇచ్చివేసెను ఎందుకంటే "అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు" (రోమా 3:23). "నీతిమంతుడులేడు, ఒక్కడును లేడు" (రోమా 3:10).

ఎందుకంటే మనకు దేవుని ప్రేమను ప్రదర్శించుటకు యేసు ఈ చివరి అవకాశమును కలిగించెను, దేవుడు ఆయనను మృతులలో నుండి లేపి యేసును క్రొత్త యుగమునకు శిరస్సుగా చేసెను. నీతిమంతులుగా తీర్చబడిన వారికి ఆయన ప్రభువైయున్నాడు. "ఆయన మన అపరాధముల నిమిత్తము అప్పగింపబడి, మనము నీతిమంతులముగా తీర్చబడుటకై లేపబడెను" (రోమా 4:25). క్రొత్తయుగము "క్రీస్తు నందు" అను దానిని సూచించుచున్నది. (ఎఫెసీ. 2:6; హెబ్రీ. 9:23).

*కాగా ఎవడైనను క్రీస్తు నందున్నయెడల వాడు నూతన సృష్టి, పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను, సమస్తమును దేవుని వలననైనవి, ఆయన మనలను క్రీస్తు ద్వారా తనతో సమాధాన పరచుకొని, ఆ సమాధానపరచు పరిచర్యను మాకు అనుగ్రహించెను. 2 కొరింథీ. 5:17,18.*

ఈ క్రొత్త యుగము లేదా రాజ్యము అనునవి దేవుని నీతికి ఆయన కుమారుని యొక్క సంపూర్ణమైన విధేయత ద్వారా దేవుని నుండి కృపవలె వచ్చునవి. ఇది ఈ లోకము లోనికి ఎందుకు తేబడెను? మానవుడ్ని ఖండించకుండా నమ్మకత్వము గలవారికి ఆయన నీతిని కనుపరచుటను దేవుడు కొనసాగించగలిగెను. " క్రీస్తునందు" అను ప్రదేశములోనే దేవుడు తన నీతిని బయలు పరచును మరియు మానవుడు తన నీతి " మురికి గుడ్డల" వలె ఉన్ననూ నమ్మకత్వము కలిగిన మానవుడు దేవునితో అక్కడే సహవాసము చేయగలడు (యెషయా 64:6).

దేవుని నీతికి తగినట్లుగా మనల్ని మనము ఇప్పుడు సరిచేసుకొనుట ప్రారంభించ గలము, క్రొత్త నిబంధనను మనము అంగీకరించి సంతోషముగా ఉండగలము. "క్రీస్తు నందు" అను దానిని ఏది సాధ్య పరుస్తుంది? యేసు రక్తము మరియు ఆ రక్తములో మానవుని విశ్వాసము దయానుగ్రహమును ఇస్తుంది. దేవుడు ఒక ఆత్మీయ కరుణా పీఠమును ఇచ్చియున్నాడు. "అతి పరిశుద్ధ స్థలము"లో ఉన్న కరణాపీఠము ఛాయా రూపమైయున్నది (హెబ్రీ. 8:5). మన జీవితములో పరిపాలన చేయు శక్తి వలె దేవుని నీతియను బహుమానమును క్రైస్తవులుగా మనము కలిగియున్నాము. మన జీవితములలో ఏమి జరుగబడవలెనో ఇది సరిచేయును (రోమా 5:17). నీతిమంతునిగా తీర్చబడుటయనేది మనకు ఇవ్వబడియుండలేదు. ఎందుకంటే మనము దుర్నీతిని సాధకము చేస్తాము. నీతిమంతునిగా తీర్చబడుటయను సిద్ధాంతము క్రింద తరువాత పాఠములో దీనిని గూర్చి పూర్తిగా చర్చించబడును.

## చర్చ కోసం ప్రశ్నలు

1. హెచ్చైన స్థితికి వెళ్ళుటకు వాంఛ కలిగియుండుట అనేది దేవునికి అవసరత లేదు ఎందుకు?
2. లోకములో దేవుడు ప్రదర్శించినది ఏమిటి, ఇప్పుడు "క్రీస్తునందు" ప్రదర్శించు చున్నది ఏమిటి?
3. రక్తము యొక్క బలి లేకుండా దేవుని నీతి మరియు పాపియైన మనుష్యుడు కలిసినపుడు ఏమి జరుగును?
4. ఇశ్రాయేలునకు తన నీతిని బయలుపరచుటకై దేవుని ఏర్పాటు ఏమైయుండెను?
5. దేవునికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేసినప్పుడు ఇశ్రాయేలునకు జరిగిన కొన్ని సంఘటనలను పేర్కొనుము.
6. అన్యుల కంటె యూదులు మంచి వారుగా ఎందుకు ఉండిరి?
7. యేసు దేవుని నీతిని ఎలా బయలుపరచెను.
8. చివరిగా దేవుని నీతి యేసు క్రీస్తును కోరినది ఏమిటి?
9. ఆయన ఉగ్రత లేకుండా మానవునికి తన నీతిని దేవుడు కనుపరచుటకు "క్రీస్తు నందు" అను క్రొత్త యుగము ఏ విధముగా సహకరించును?
10. క్రైస్తవుని జీవితముపైన దేవుని నీతి ఏ విధమైన ప్రభావమును కలిగియున్నది?